క్లుప్తంగా

కొనసాగుతున్న డాక్యుమెంట్ రైటర్ల నిరసన

మోత్కూరు : మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ బి.సురేందర్‌నాయక్ రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారి పట్ల అధికంగా ముడుపులు వసూలు చేయడంతో పాటు తమ పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపిస్తూ డాక్యుమెంట్ రైటర్లు చేపట్టిన నిరసన శుక్రవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు ఎం.డి.అహ్మద్, తొగిటి కృష్ణ, బయ్యని నవీన్, బయ్యని గిరిప్రసాద్, కంచర్ల క్రాంతికుమార్‌రెడ్డి ఉన్నారు.

శ్రమకు తగిన వేతనం ఇవ్వాలి

బొమ్మలరామారం : గ్రామ పంచాయతీ కార్మికులకు శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు మైలారం జంగయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, లక్ష్మీకాంతం, రాములు,శ్రీను,ఎల్లమ్మ, అమీర్‌ఆలీ, నర్సింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సామూహిక ఉపనయనాలు

భువనగిరిటౌన్ : పట్టణంలోని ఆండాల్ నగర్‌లోని సంతాన నాగేంద్ర త్రిశక్తి గాయత్రీ దేవి ఆలయంలో శుక్రవారం సామూహిక ఉపనయనాలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు, చందుపట్ల విశ్వేశ్వర రావు, దేవులపల్లి రంగారావు, రమేష్, రామేశ్వరరావు, నాయకులు పాలెం రామకృష్ణరావు, సూర్యానారమూర్తి, ఆలయ చైర్మన్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు, విట్టల్ శర్మ పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత

గుండాల : మండలంలోని వస్తాకొండూర్‌లో ఈజీఎస్ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఎంపీడీఓ జి.శ్రీనివాసులు శుక్రవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసాచారి, పీఏ సోమన్న, ఫీల్డ్ అసిస్టెంట్లు రమణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

గుండాల : విద్యా రంగంలో విశేష సేవలు అందించిన మండలంలోని మరిపడిగ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఠాగూర్ ఉపేంద్రసింగ్‌కు ఇటీవల విజయవాడలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అందజేసే నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దార శ్రీనివాస్, సర్పంచ్ శ్రీనివాస్, రాఘవులు, లక్ష్మీనారాయణ, దుడుక ఉప్పలయ్య, సునీత, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

కుంట మరమ్మతులు ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని ఆరెగూడెం గ్రామ పరిధిలోని మాలేరు కుంట మరమ్మతు పనులకు సర్పంచ్ కురిమిద్దె కళమ్మ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఇ గీతామాధురి, ఏఇ జానయ్య, ఎంపీటీసీ సభ్యురాలు రామలమ్మ, చంద్రమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

భువనగిరిటౌన్ : పట్టణంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల దరఖాస్తు గడువును పొడిగించాలని కోరుతూ వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్‌తివారీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వాహేద్, నేహాల్, వసీం ఉన్నారు.

మహిళా దినోత్సవం

భువనగిరిటౌన్ : పట్టణంలోని స్టాన్‌ఫోర్డ్ మహిళ డిగ్రీ కళాశాలలో సామాజిక చైతన్య సమితి, సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి, అధ్యాపక జ్వాల ఎడిటర్ జి. కళావతి, సామాజిక చైతన్య సమితి అధ్యక్షుడు షేక్ హమీద్ పాషా, కళాశాల ప్రిన్సిపల్ కర్తాల శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌చార్యులు, కాచరాజు జయప్రకాశ్, కాశపాక మహేష్, బట్టు రామచంద్రయ్య, ప్రజాగయాని విజయ, అపర్ణ, సుశీల పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహిళా ప్రజా ప్రతినిధులను, అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగి బాలకృష్ణ, ఎంపీటీసీ సంగి అలివేలువెంకటాద్రి, అంగన్‌వాడి టీచర్లు, సంఘబంధం మహిళలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రాజాపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని నెమిల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సర్పంచ్ మేకల మమత రమేష్, వార్డు సభ్యులు బొమ్మగాని రేణుక, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకురాలు ఇంద్రపాల పుష్ప, స్వీపర్ సత్తమ్మలను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మేక రాజిరెడ్డి, సంపత్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

వలిగొండ : మండల కేంద్రంలోని గాయత్రి పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఇటీవల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన వారికి శుక్రవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, వెంకటేశం, జోసెఫ్, నాగరాజు, వేముల జ్యోతిబాస్, విష్ణు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చౌటుప్పల్ : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని జైకేసారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్పూరి సైదులు, ఎంపీటీసీ ఎం.శ్రీశైలం, ప్రధానోపాధ్యాయుడు మల్లేశం, ఉపాధ్యాయులు భూపాల్‌రెడ్డి, సునంద, అవనిజ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని జనంపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రాధాకిషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాసరాజు యాదగిరి, కూరెళ్ల భాస్కరాచారి, వసంత, జె.చిననర్సింహ, రెడ్డిపల్లి శంకర్, తీగల జాన్‌రెడ్డి, జేబున్నిసాబేగం తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి , ఉపేందర్ రావు, సతీష్‌కుమార్, శ్రీనివాస్‌చారి, వెంకట్‌రెడ్డి, జారీనాభాను, తారకమ్మ, నాగలింగం, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్‌లోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిడి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండాల : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరివర్దన్, ఎస్ఎంసీ చైర్మన్ ఎండీ.అబ్బాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రామన్నపేట : స్వపరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



గుండాల : జెడ్పీహెచ్ఎస్‌లో..



మోత్కూరు : ప్రాథమిక పాఠశాలలో..



తుర్కపల్లి : జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

భువనగిరిటౌన్ : మహిళా సంఘాలు తీసుకున్న రుణాలకు వడ్డీ మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని వడాయిగూడెం, తాజ్‌పూర్, కూనూరు గ్రామాల్లో శుక్రవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం ధోబీఘాట్ల నిర్మాణానికి రూ. 282 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బాతరాజు యాదగిరి, కానుగు శివ, మలిగె బాలకృష్ణ, మలిగె మధు, మల్లేష్, పక్కీరు, రాజు, రమేష్, నర్సింహ, శివ, శంకర్, కాంత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : పాలాభిషేకం చేస్తున్న రజక సంఘం నాయకులు

ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించాలి

భూదాన్‌పోచంపల్లి : మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి మాణిక్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి. నాగమణి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర్‌రెడ్డి, అనురాగ్, సోమిరెడ్డి, శంభులింగారెడ్డి, అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని జెడ్పీ ఉన్నత, లక్కారంలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఎస్టీయూటీఎస్ ఉమ్మడి ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థి భుజంగరావు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బకనగారి జంగయ్య, కల్లూరి రమేష్, చిట్టంపల్లి నర్సింహ పాల్గొన్నారు.

భువనగిరిలో తాగునీటికి కటకట

–ట్యాంకర్లతో సరఫరా



ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న ప్రజలు

భువనగిరిటౌన్ : పట్టణ ప్రజలు తాగునీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా నీటి సరఫరా జరగకపోవడం, హైదరాబాద్ మెట్రోబోర్డు నుంచి నీటి సరఫరా జరిగే పైపులైన్‌కు మరమ్మతులకు గురికావడంతో సమస్య ఏర్పడింది. ఈ నెల 9నుంచి 11వ తేదీ వరకు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీరు దేనికీ చాలకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

పంట రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలి



యాదగిరిగుట్ట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు



రాజాపేట : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరిటౌన్ : లక్ష రూపాయాలలోపు పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పట్నం శ్రీనివాస్, రమేష్, అశోక్, ఏట్టయ్య, నర్సింహ, దశరథ, బలరాం, జనగాం కవితనర్సింహచారి, ఉమా వెంకటేశ్వర్లు, విజయకుమార్, బొర్ర రాకేష్ తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ : పంట రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు దీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, కిసాన్‌మోర్చా పట్టణ కమిటీ అధ్యక్షుడు బండారు మహేందర్‌రెడ్డి, పాలకూర్ల జంగయ్య, దాసోజు భిక్షమాచారి, కడారి అయిలయ్య, సప్పిడి సంజీవరెడ్డి, బాతరాజు గణేష్, ఊడుగు యాదయ్య, అంజిరెడ్డి, చినుకని మల్లేష్, కడారి కల్పన పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పంట రుణాలు ఏకకాలంలో మాఫీ చేయడంతో పాటు ధరణి పోర్టల్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వలిగొండ : పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ గణేష్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రావుల పద్మారెడ్డి, నాగేల్లి సుధాకర్, రాచకొండ కృష్ణ, మైసోళ్ల మత్స్యగిరి, మంద నర్సింహ, రాములు పాక పుల్లయ్య, పాలు నాగయ్య, వెంకటేశం, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : రైతు సమస్యలు పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరి శంకర్ గౌడ్ అన్నారు. మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ కిసాన్ మెర్చా అధ్యక్షుడు ధ్యానబోయన వెంకటేశ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ , కిసాన్ మెర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎంపీటీసీ నాగినేనిపల్లి ఫకీర్, రాజేందర్ రెడ్డి, బొరెడ్డి పురుషోత్తం రెడ్డి, సత్యనారాయణ, పెండెం నర్సింహ, బొల్లు నర్సింహయాదవ్, ఆకుల భాస్కర్, ఆంజనేయులు, కర్రె రాజ్ కుమార్ గౌడ్, నాగరాజు, ఎల్లయ్య, నర్సింహులు, శ్రీకాంత్ రెడ్డి, కనకయ్య, నర్సింహా రెడ్డి, మహేశ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : పంట రుణాలను మాఫీ చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించి వినతిపత్రం అందజేశారు. కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గర్దాసు సురేష్, పల్లపు దుర్గయ్య, సుదర్శన్, సైదులు, అశోక్‌రెడ్డి, ధర్మరాజు, యాదగిరి, సుధీర్, బాత్క నరేష్, సురేష్, నరేష్, శివ పాల్గొన్నారు.

రాజాపేట : ఏకకాలంలో పంట రుణాలు మాఫీ చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు మేడబోయిన శివరాములు, చిగుళ్ల బీరప్ప, దిడ్డి సత్యనారాయణ, నాగరాజు, నర్సింగరావు, సంపత్, శంకర్, మల్లేష్, లక్ష్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే ఆశయసాధనకు కృషిచేయాలి

భువనగిరిటౌన్ : భారత దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే వర్ధంతిని శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు రావుల రాజు, నాయకులు బట్టు రామచంద్రయ్య, కొడారి వెంకటేష్, ఇటుకలదేవేందర్, పిట్టల బాలరాజు, సురుపంగ శివలింగం, దాస్, పాండరీ తదితరులు ఉన్నారు.

మోత్కూరు : సావిత్రీబాయి పూలే ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, బత్తిని ప్రభాకర్, ఎడ్ల శ్రీను, కూరపాటి రాములు, గొలుసుల దుర్గయ్య, బత్తిని రామకృష్ణ, దొంతోజు సోమలింగం, సతీష్, నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో సావిత్రీబాయి పూలే వర్ధంతిని శుక్రవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుబ్బ రామకృష్ణ, దుబ్బ దానయ్య, రాంచంద్రం, అంజయ్య, సాయిని యాదగిరి, నానచర్ల రమేష్, ఎగ్గే మల్లేశం పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

రామన్నపేట : సావిత్రీబాయి ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు మేడి సంతోష్ అన్నారు. శుక్రవారం సావిత్రీబాయిపూలే వర్ధంతిని నిర్వహించారు. కక్కిరేణిలో సామాజిక కార్యకర్త వేముల సైదులు ఆధ్వర్యంలో సావిత్రీబాయి వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీఎస్పీ ఉపాధ్యక్షుడు గూని రాజు, ప్రధానకార్యదర్శి నకిరేకంటి నర్సింహ, నరేష్, చింటు, శివప్రసాద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం

రామన్నపేట : రాష్ట్రంలో అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్లంకి గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, వైద్యాధికారి డాక్టర్ అశ్వినికుమార్ క్యాంప్ ఇంచార్జ్‌లు నరేంద్ర, ఫర్వేజ్ సూపర్‌వైజర్ వాణిశ్రీ, చెరుపల్లి మల్లేశం, ఏఎన్ఎం పావని, వార్డుసభ్యులు నకిరేకంటి ఎల్లయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్ కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైద్యాధికారి ఎం.హేమంత్‌కుమార్, రైతు కోఆర్డినేటర్ దబ్బెటి రమేష్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఆజీంపేట గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ శ్రీరామ జ్యోతి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, ఎంపీడీఓ చంద్రమౌళి, మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీటీసీలు

తుర్కపల్లి : కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న లక్ష్మాపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి ,పి హెచ్ సి డాక్టర్ సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ జరిపించాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలోని పీఏసీఎస్‌లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ ఈ నెల 14న పీఏసీఎస్ ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మంచాల మధు, దాసరి రాజు, బుగ్గ లక్ష్మయ్య పాల్గొన్నారు.

సర్నేనిగూడెంలో ‘ప్రజల వద్దకే ఆర్టీసీ’

రామన్నపేట : మండలంలోని సర్నేనిగూడెంలో నార్కట్‌పల్లి డిపో ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ మాట్లాడుతూ ఆర్టీసీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్నె రాణి, ఉపసర్పంచ్ శోభన్‌బాబు, ఆర్టీసీ అధికారులు చారి, యాసిన్‌అలీ, కృష్ణ, సంతోష్‌రెడ్డి, మల్లయ్య, మల్లేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆగిపోయిన వివాహం

చౌటుప్పల్ : పెద్దలు కుదిర్చిన పెళ్లి ఆగిపోయింది. అప్పటికే ప్రేమ వివాహం చేసుకున్న విషయం ఆలస్యంగా వెలుగుచూడడంతో వివాహం నిలిచిపోయింది. ఘటనా వివరాలిలా.. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపలాయిపల్లికి చెందిన ఓ యువకుడికి చౌటుప్పల్‌లోని రాంనగర్‌కాలనీకి చెందిన యువతితో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఇరువురు ఈ నెల 7వ తేదీన వివాహం చేసుకున్నారు. కానీ, ఈ విషయం తెలియని యువకుడి కుటుంబ సభ్యులు రామన్నపేట మండం మునిపంపులకు చెందిన మరో అమ్మాయితో పెళ్లికి నిశ్చయించారు. ఈ నెల 11న వారి వివాహం జరగాల్సి ఉంది. అప్పటికే 7వ తేదీన వివాహం చేసుకున్న ప్రేమికులు.. భువనగిరి వైపు వెళ్తున్నారు. యువకుడి బంధువులు భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి వద్ద ఇద్దరిని గుర్తించి పట్టుకొని చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా తాము ఇద్దరం మేజర్లమని తెలియపరుస్తూ పోలీస్‌స్టేషన్ నుంచి వెళ్లిపోయారు.యువకుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చెవుల గంటీలు లాక్కెళ్లిన దుండగులు

భువనగిరిటౌన్ : వృద్ధురాలి చెవుల నుంచి గంటీలు లాక్కెళ్లిన సంఘటన భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సుక్క బుచ్చమ్మ శుక్రవారం ఇంట్లో ఉండగా ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు గమనించారు. ఇంట్లోకి వెళ్లి రెండు చెవులకు ఉన్న గంటీలను లాక్కెళ్లారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాల సేకరించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



మోత్కూరు : పూజలు నిర్వహిస్తున్న కంచర్ల రామకృష్ణారెడ్డి



బీబీనగర్ : బొడ్రాయి వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలను శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, రామనర్సింహ రెడ్డి, తీపిరెట్టి రాజీవ్‌రయ్య, ఉప్పలయ్య, నగేష్, కృష్ణ, పల్లెర్ల వెంకన్న, నర్సిరెడ్డి, కన్నయ్య, దశరథ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కూనూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహిశార్ మల్లన్న దేవుని విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన

బీబీనగర్: మండలంలోని మాదారం గ్రామంలో శుక్రవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు వేర్వేరుగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, ఎంపీటీసీ రజితాఅమరేందర్, సర్పంచ్ అలివేల, ఉప సర్పంచ్ సత్తీష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బస్వయ్య, రాజేంధర్‌నాయక్ పాల్గొన్నారు.

పాలడుగు గ్రామంలో..

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో గ్రామ దేవత, బొడ్రాయి, పునః ప్రతిష్ఠాపనోత్సవాన్ని శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మరిపల్లి యాదగిరి, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంతు, మార్కెట్ డైరెక్టర్ చంద్రకళ, నర్సయ్య, యాదిరెడ్డి, వీరయ్య, నర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వలిగొండ : మండలంలోని మాందాపురం గ్రామంలోని శ్రీ పద్మావతి, గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, సోలిపురం ఉపేందర్ రెడ్డి, సోలిపురం భూపాల్ రెడ్డి,కుసంగి రాములు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతరకు నిధులు మంజూరు చేయాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎరుకల సంఘం నాయకులు

భూదాన్‌పోచంపల్లి / భువనగిరిటౌన్ : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో మే 1 నుంచి 5 వరకు నిర్వహించనున్న ఎరుకలి నాంచారమ్మ తల్లి జాతరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కుతాడి సురేశ్ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, జిల్లా అధ్యక్షుడు సురేశ్ మాట్లాడుతూ నాంచారమ్మ తల్లి జాతరకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ.5 లక్షల నిధులను రూ.25లక్షల వరకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహ, కుతాడి రవికుమార్, ఉపాధ్యక్షులు శ్రీరామానంద్, గోపాల్, మల్లేశ్, కుతాడి యాదగిరి, విశ్వనాథ్, ప్రవీణ్, మహేశ్, యాదగిరి, పరశురాం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు పనుల పరిశీలన

బీబీనగర్: మండలంలోని భువనగిరి టీచర్స్ కాలనీ నుంచి ముగ్దుంపల్లి, గుర్రాలదండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులను శుక్రవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ పరిశీలించారు. ఆయన వెంట ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలచందర్, సర్పంచ్‌లు లాలు, బిచ్యా, శ్రీనివాస్, రమేష్, మాజీ సర్పంచ్ పాండు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి రథోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మిర్యాల వెంకన్న, మర్రి ఆనందం, బ్రహ్మచారి, బుర్ర సంతు, ఉయ్యాల అంజయ్య పాల్గొన్నారు.

కులవృత్తులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మందోళ్లగూడెం గ్రామంలో గొల్లకురుమలకు రెండో విడత సబ్సిడీ గొర్రెలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, జిల్లా పశువైద్యాధికారి కృష్ణ, సంజీవరావు, గోపిరెడ్డి, శ్రావణ్‌కుమార్, పృథ్వీరాజ్, అభినవ్, స్థానిక సర్పంచ్ బూర్గు చంద్రకళ, కృష్ణారెడ్డి, ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, కొండ శ్రీశైలం, బండారు నర్సింహ్మ, గుండెబోయిన అయోధ్య పాల్గొన్నారు.



చౌటుప్పల్ : గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి